

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




# వాడపల్లి వాసునికి ఏడువారాల భక్తులు అష్టోత్తర పూజలు..స్వామివారి ఒక్క రోజు ఆదాయం రూ. 3.96 లక్షలు





**ఆత్రేయపురం , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :** ఏడువారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తులు గురువారం పోటెత్తారు. ఏడు వారాల పూర్తి అయిన భక్తులు స్వామి వారికి దీపారాధన చేసి అష్టోత్తర పూజలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం మేలుకొలుపు ఐశ్వర్య లక్ష్మి హోమం గోపూజ అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం బాలభోగం నివేదన పవళింపు సేవ తదితర కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ,3, 96,732లు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, ఉచిత ప్రసాద వితరణ అన్నప్రసాదలను దేవస్థానం ఉప కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రధరరావు ఏర్పాట్లను చేశారు.

## రాజా ఆశయ సాధనే లక్ష్యంగా

# సేవలందించడం హర్షనీయం : ఎమ్మెల్యే సత్య ప్రభ



**శంఖవరం , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :** ప్రత్తిపాడు నియోజకవర్గంలో వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ద్వారా అందించిన సేవా కార్యక్రమాలతో జన హృదయ నేతగా దివంగత వరుపుల రాజా నిలిచారని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. మండలంలోని శంఖవరం, కత్తిపూడి గ్రామాల్లో స్థానిక నేతలు వెన్నా శివ, పర్వత సురేష్ ల ఆధ్వర్యంలో దివంగత వరుపుల రాజా జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కత్తిపూడి లో కృష్ణాలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు చేపట్టారు . ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ప్రత్తిపాడు నియోజకవర్గంలో దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దివంగత వరుపుల రాజా స్పందించి, తన తండ్రిగారైన వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఏ నేత చేయని విధంగా సేవలను అందిం చారన్నారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా, సేవలనే స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేస్తున్నారన్నారు. వారి ఆశయ సాధనలో రాజా అభిమానులు, టిడిపి కార్యకర్తలు వెన్నంటి ఉండి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ కేకులను కట్ చేశారు. కత్తిపూడిలో బాలుర వసతిగృహం శంఖవరం కేజీబీవీ హై స్కూల్లో విద్యార్థులకు టీవీలు బహుకరించారు.

అదేవిధంగా కత్తిపూడి సంచార వైద్య పరీక్షల వాహనాలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాళ్ల జగదీష్, అంబటి రాంబాబు, సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి, కంచిపోయిన శ్రీను,నక్క శ్రీను, దేశలంక వెంకటరమణ, సాధనా లక్ష్మీ బాబు, గాబు శివ, రౌతు శివ,కర్రి బుజ్జి, కొయ్య రమణ, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్, కరణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్, ఎర్రంశెట్టి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ లో హెల్త్ చెకప్ప్యాకేజీ పోస్టర్ ఆవిష్కరణ

**కాకినాడ రూరల్ , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :** స్థానిక మెడికవర్ హాస్పిటల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హెల్త్ చెకప్ ప్యాకేజీ పోస్టర్ ను హాస్పిటల్ హెడ్ శుభాకర రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు కే.వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఒక ప్రత్యేక హెల్త్ చెకప్ ప్యాకేజీని 'వందే మాతరం హెల్త్ చెకప్ ప్యాకేజీ' పేరుతో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. హాస్పిటల్ హెడ్ శుభాకర రావు మాట్లాడుతూ ఈ ప్యాకేజీ ద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని తక్కువ ఖర్చు తో సమగ్రంగా పరీక్షించుకునే అవకాశం కల్పిస్తోంది అని తెలిపారు. కేవలం పందొమ్మిది వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే చెల్లించి ఈ ప్యాకేజీని పొందవచ్చు అన్నారు.ఈ ప్యాకేజీలో రక్త పరీక్షలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, కన్సల్టేషన్లు అందుబాటులో ఉ




ంటాయి అని ఆరోగ్యకరమైన భారతదేశం కోసం, మెడికవర్ హాస్పిటల్స్ ఎల్లప్పుడూ మీతో ఉంటుందని ప్రత్యేక హెల్త్ చెకప్ ప్యాకేజీలో లభించే పరీక్షల గురించి వివరించారు, కార్డియాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, డైటీషియన్ కన్సల్టేషన్లు అందుబాటులో ఉంటాయని , ఈ ప్యాకేజీ ఆఫర్ ఆగష్టు 15 నుండి సెప్టెంబర్ 15 వరకు మాత్రమే అందుబాటులో ఉ ంటుందన్నారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా జేసన్ , హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం : సర్పంచ్ శ్రీనివాసరావు



**అంబాజీపేట , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :** విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని, దాతలు అందిస్తున్న సహకారాన్ని, ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు అన్నారు.విజయానంద సేవా సంస్థ వ్యవస్థాపకులు,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కత్తుల ఆనందరావు సమకూర్చిన విద్యా సామాగ్రిని గంగలకుర్రు గుంటమామిడితోటలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు.

రూ.20 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలు, పలకలు,పరీక్ష అట్టలను విద్యార్థులకు ఆనందరావు అంద జేశారు. పాఠశాల హెచ్ఎం శీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సుదర్శన్, కాంప్లెక్స్ సెక్రటరీ ఎంఎస్ఆర్. మూర్తి, దుర్గాప్రసాద్, పి.వి. రవిప్రసాద్, బి.వి.నాయక్, చంద్రశేఖర్, ముసలయ్య, శాంతి సుశీల, పితాని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ముదునూరికి అభినందనలు తెలిపిన తెలుగు యువత

**ఆత్రేయపురం,ఆగష్టు 14 , ( ప్రభాతవార్త )** మండలం టీడీపీ మాజీ అధ్యక్షులు,కాబోయే వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకట్ రాజు (గబ్బర్ సింగ్) పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.మండల తెలుగు యువత ఉపఅధ్యక్షులు చల్లపూడి పవన్ కుమార్ ,తెలుగుదేశం పార్టీ బొబ్బర్లంక అధ్యక్షులు జల్లి రాజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ముదునూరి వెంకటరాజు నివాసం



లో ఆయన్ను కలసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియ జేసారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు.



# అర్బయీన్ కార్యక్రమాలు ప్రారంభం

**మామిడికుదురు , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :** ఇరాక్ లోని కర్బలా పుణ్య భూమిలో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ పరివార సభ్యులు 72మంది వీరమరణం పొందిన సంఘటన జరిగి 40రోజులు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతీ ఏటా జరుపుకునే అర్బయీన్ కార్యక్రమాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా మామిడికుదురులోని ఇమామ్ అలీరజా పంజాలో మహిళల మజ్లిస్ జరిగింది. అనంతరం ఒంటెలపై అమారీలను తీసి నౌహా లను ఆలపిస్తూ నగరంలోని మంజీలే కర్బలా వరకు ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు.అక్కడ గురూహే తాజదారే ఫురాత్ ఆధ్వర్యంలో మజ్లిస్ జరిగింది.ఈ మజ్లిస్ లో మౌలానా సయ్యద్ అబ్బాస్ ఇర్షాద్ నఖవి కర్బలా పుణ్య భూమిలో జరిగిన సంఘటనలను భక్తులకు వివరించారు.భక్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# ప్రత్తిపాడులో మెగా రక్త దాన శిబిరం



**ప్రత్తిపాడు , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :** స్థానిక లయన్స్ క్లబ్ లో వరుపుల రాజా అభిమానులు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరమును స్థానిక శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా రాజా అభిమానులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు ఏర్పాటుచేసిన వివిధ సేవా కార్యక్రమా లలో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. మండలం లోనీ పెద శంకర్లపూడి గ్రామంలో హైస్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు భోజనం ప్లేట్లు గ్లాసులు మరియు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం శంఖవరం మరియు ఎలేశ్వరం నగర పంచాయతీలో వివిధ బాల బాలికల వసతి గృహాలకు టీవీలు అందజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల లకు240 ఫ్యాన్లను ఆయా పాఠశాలల సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తన భర్త రాజా నిరంతరం ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో మమేకమయి ఉండేవారని, ఆయన ఆశయ సాధనతోనే ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపెళ్ళ రాజేష్, (మహాసేన), జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబీ),పర్వత సురేష్,అంబటి బుజ్జి,వెలుగుల నాని, దాసం శేషారావు, ఉత్తరకంచి సర్పంచ్ మంతెన శ్రీను,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, గొంతిన సురేష్,సత్యంశెట్టి సీతబాబు,పంచాది వీరబాబు, రొంగల నాగేశ్వరరావు,వెన్నా శివ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సుంకర సోమరాజు, కొప్పన నాని,యర్రబత్తుల గోవింద నాయుడు,,అలమండ చలమయ్య,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు మరియు పెద్ద సంఖ్యలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే కుమార్తె సత్య మాధురి తో పాటు 250 మంది రక్తదానం చేయగా సిద్ధార్థ బ్లడ్ బ్యాంక్ అధినేత పుణ్యమంతుల రవి,శ్రీను, రాజా సేవలందించారు.

## చిన్నారులకు కృష్ణుని,గోపికలు వేషధారణ పోటీలు

**ఆత్రేయపురం,ఆగష్టు 14 , ( ప్రభాతవార్త )** కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా పది సంవత్సరాల లోపు చిన్నారులకు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణ పోటీలు డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, ర్యాలి గ్రామంలోని మ్యాజిక్ హౌస్ వద్ద భారత్ టాలెంట్ అసోసియేషన్, అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. శనివారం ఉదయం 9 గంటలకు మ్యాజిక్ హౌస్ లో నిర్వహించబడునని దీంట్లో పాల్గొనే చిన్నారుల పేర్లను శుక్రవారం సాయంత్రం ఐదు గంటల లోపు 9866372645కు వాట్సప్ చేసి పేర్లను నమోదు చేసుకోగలరని కోరారు. విజేతలుగా నిలిచిన చిన్నారులకు ఆకర్షణీయమైన బహుమతులతో పాటు సర్టిఫికెట్ అందజేయ బడునని తెలిపారు.

## ఆకట్టుకున్న బెలూన్లతో ఇండియా చిత్రపటం



**మామిడికుదురు ,ఆగష్టు 14 , ( ప్రభాతవార్త)** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మామిడికుదురు మండలం ఈదరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బెలూన్లతో ఇండియా చిత్ర పటాన్ని రూపొందించారు. డ్రాయింగ్ టీచర్ బత్తుల శ్రీనివాస్ సహకారంతో విద్యార్థులు జాతీయ పతాకంలో ఉండే మూడు రంగుల బెలూన్ లను ఉపయోగించి ఈ చిత్రాన్ని తయారు చేశారు. పాఠశాలలో ప్రదర్శించిన ఈ చిత్రపటం చూపరులను ఆకట్టుకుంది.విద్యార్థుల కృషిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.సాయిబాబా అభినందించారు.

## కాట్రేనికోన మండలంలో తిరంగా యాత్ర



**కాట్రేనికోన , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త )** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, చెయ్యరు హై స్కూల్ వద్ద మండల అధ్యక్షులు మట్టా శివకుమార్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కోశాధికారి గ్రంధి నానాజీ, గొల కోటి వెంకటరెడ్డి ,మట్ట సూరిబాబు , కే సురేష్ ,కోటా సత్య ప్రసాద్ , పచ్చిమట్ల అఖిల్ , గనిశెట్టి వెంకటేశ్వర రావు, బాబీ మాస్టార్ , ఉపాధ్యాయులు ,విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇంటింటికి జాతీయ జెండా ఎగరవేస్తూ జాతీయ భావాన్ని పెంపొందిం చాలని ప్రజలను కోరారు.

## ఈ నెల 22న వాడపల్లి దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**ఆత్రేయపురం , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త )** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఆగస్టు 22 శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ . కార్యనిర్వా హణాధికారి నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. వరలక్ష్మి పూజ కార్యక్రమాల్లో పాల్గొనే మహిళలు ముందుగా దేవస్థానం కార్యాలయం నందు గోత్ర నామాలు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో ఏ విధమైన రుసుములేదని, ఈ పూజ లో పాల్గొనే మహిళలకు శ్రీ లక్ష్మీదేవి ప్రతిమ రూపు ఉచితంగా అందజేయబడునని తెలిపారు.

# సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలి



**అంబాజీపేట , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అభివృద్ధికి త్రి సభ్య కమిటీలు కృషి చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బొంతు పెదబాబులు అన్నారు. బాజీపేట సొసైటీ త్రి సభ్య కమిటీ పాలకవర్గం గురువారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. చైర్ పర్సన్ గా అరిగెల సూర్యనారాయణమూర్తి (సూరిబాబు), డైరెక్టర్లుగా ఉందుర్తి సత్యనారాయణ, పితాని వెంకట సత్య ప్రసాద్ లచే సొసైటీ సీఈవో కుంపట్ల అయ్యప్ప నాయుడు ప్రమాణం చేయించారు. అనంతరం చైర్ పర్సన్ సూరిబాబు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి,రైతులకు సకాలంలో రుణాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. తనకు చైర్ పర్సన్ పదవి వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, సహకరించిన కూటమి శ్రేణులకు, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు మాచవరం నాలుగు రోడ్ల సెంటర్ నుండి ఊరేగింపుగా వస్తూ గ్రామ దేవతలు శ్రీ ఇటికాలమ్మ, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని, కొర్లపాటివారి పాలెంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం సొసైటీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు అల్లాడ రవి,సుంకర గణపతిరావు, ఏఎంసి వైస్ చైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, సర్పంచ్ లు పేరాబత్తుల దొరబాబు, మద్దింశెట్టి దొరబాబు ,కూటమి నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, గిడ్డి ఆనంద్, దొమ్మేటి సాయి కృష్ణ,గూడాల ఫణి, రవణం రాము,అరిగెల బలరామ్మూర్తి, నాగాబత్తుల సుబ్బారావు, మద్దా చంటిబాబు,చిన్నం బాల విజయరావు, సుంకర బాలాజీ, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, కాప నాగభూషణం,కొప్పినీడి ఈశ్వరరావు, బొరుసు రాజా, వీరా రవి, నల్లా మౌళి, పితాని రామకృష్ణ, బండారు అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూల్స్ లో ఉచిత అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలి

**రావులపాలెం , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :** విద్యాహక్కు చట్టం క్రింద ప్రైవేటు పాఠశాలల్లో లభించే అడ్మిషన్లను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి బి.శ్రీనివాసరాజు కోరారు. ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తూ ముద్రించిన బ్యానర్ ను మండల పరిషత్ కార్యాలయ వద్ద గురువారం ఎంఈఓ శ్రీనివాసరాజు, జిల్లా ఏఎల్ఎస్ఓ డి.రమేష్ బాబు, ఎంఆర్సి సిబ్బంది విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఉచిత అడ్మిషన్ల కొనసాగింపు, 2025 - 26 కింద విద్యార్థి ఇంటి నుంచి



ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలో ఒకటో తరగతి అడ్మిషన్ కోసం ఐదు సంవత్సరాల వయస్సు నిండిన వారు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2019 ఏప్రిల్ 2 నుంచి నుండి 2020 మార్చి 31 మధ్య జన్మించిన విద్యార్థులు ఈ అవకాం పొందవచ్చని తెలిపారు. ఈనెల 12 నుంచి 20 వరకు సి.ఎస్.సి వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# జాతీయస్థాయి జూడో పోటీలకు జగ్గంపేట విద్యార్థులు సెలెక్ట్

## అభినందించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :** జగ్గంపేట డి ఫిట్నెస్ జిమ్ అధినేత తాండ్రోతు వీర వెంకటరమణ ఆధ్వర్యంలో జగ్గంపేట నుండి గుంటూరులో ఆగస్టు9,10 తేదీలలోజరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో జగ్గంపేటవిద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించిన బి తేజస్విని, సిల్వర్ మెడల్ సాధించిన కె యేసు రాజు, రజతం సాధించిన ముగ్గురు విద్యార్థులు బి నిఖిల్ సాత్విక్, టీ వైష్ణవి, పి జైపాల్ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందించారు. వీరిలో గోల్డ్ మెడల్ సాధించిన భాష్యం స్కూల్ విద్యార్థిని బి తేజస్విని, సిల్వర్ మెడల్ సాధించిన గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థి కే ఏసు రాజు హర్యానా లో సెప్టెంబర్ 10, నుండి 14వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ జూడో పోటీలకు సెలెక్ట్ అవటంతో ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి జాతీయ స్థాయిలో రాణించి జగ్గంపేటకు మీ మాస్టర్ వెంకటరమణ కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జగ్గంపేట నుండి అనేక అవార్డులు తీసుకొస్తూ రాష్ట్రస్థాయిలోను జాతీయ స్థాయిలను జూడో పోటీలకు విద్యార్థులను తయారు చేస్తున్న కరాటే మాస్టర్ వెంకటరమణని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కోచ్ కే సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి ఆధ్వర్యంలో కాగడాలతో మౌన ర్యాలీ



**కోనసీమ బ్యూరో , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :**
అమలాపురం గడియార స్తంభం సెంటర్లో బిజెపి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో దేశ విభజన భయానక రోజు 1947 ఆగస్టు 14 జరిగిన సంఘటనలు సంబంధించిన ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హర్ ఘర్ తిరంగా జోనల్ ఇన్చార్జ్, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆరోజు లక్షలాదిగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వారి ప్రాణ త్యాగాలను స్మరించు కుంటూ కాగడాలతో మౌన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా ఇంచార్జీ బండి శ్రీనివాస్, జిల్లా పూర్వపు అధ్యక్షులు యాళ్ల దొరబాబు, పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, ప్రధాన కార్యదర్శిలు చీకరమెల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు, కొప్పనాతి దత్తాత్రేయ, ఇళ్ల సత్యనారాయణ, మోకా వెంకట సుబ్బారావు, ఏఎంసీ డైరెక్టర్ కుడుపూడి సత్యవేణి, అరిగెల నాని, చిట్టూరి రాజేశ్వరి, కుడుపూడి చంద్రశేఖర్, డీవీఎస్ రాజు, కొండేటి జయలక్ష్మి, బొంతు శివాజీ, బొచ్చు ప్రభాకర్, పావులూరి వెంకట్, కొప్పుశెట్టి అనంతలక్ష్మి, రామదాసు, సంసాని రత్నకుమార్, గొవ్వాల సత్య తిరుపతి రావు, పేరా బత్తుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చెయ్యాలి : ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి



**గోపాలపురం , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :**
గోపాలపురం మండలం, వేళ్లచింతలగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో గల పెద్దాపురం గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయితీగా ఏర్పాటు చెయ్యాలని పెద్దాపురంకు చెందిన గ్రామ పెద్దలు కొర్లపాటి అన్నవరం, గన్నిన రామారాయుడుతో పాటు గ్రామస్తులు పలువురు కోరారు. ప్రత్యేక పంచాయితీగా చెయ్యాలని కోరుతూ.. గురువారం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకు, తహశీల్దార్ అజయ్ బాబుకు వినతి పత్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా అన్నవరం మాట్లాడుతూ.. ప్రత్యేక పంచాయితీగా గుర్తించడం వలన తమ పెద్దాపురం గ్రామ ం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రత్యేక పంచాయితీగా గుర్తించ డానికి కావాల్సిన సౌకర్యాలన్ని పెద్దాపురంకు ఉన్నాయన్నారు. 2,100 మందికి పైగా జనాభా కలిగిన పెద్దాపు రంలో సుమారు 1800 మంది ఓటర్లున్నా రని అన్నారు. పంచాయితీ కార్యాలయానికి వెళ్లాలంటే 4 కి.మి దూరం వెళ్ళాల్సి వస్తుందని, గ్రామం ఎలా ంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని వాపోయారు. దీనిపై ఎమ్మెల్యే, తహశీల్దార్ లు మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ఉ న్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

# అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



**కోనసీమ బ్యూరో , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త )**
పి గన్నవరం మండలం, ముంగండలో వేంచేసి ఉన్న ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో 15 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు గురువారం భూమిపూజ జరిగింది. రాజమహేంద్రవరం లో ఉన్న నన్నయ్య విశ్వవిద్యాలయం న్యాయాధికారి సందెపు నాగేంద్రరావు, మహిత దంపతులచే అభయాంజ నేయ స్వామి విగ్రహానికి ఏర్పాటుకు భూమిపూజ నిర్వహిం చారు. అంబాజీపేట మండలం మొసలపల్లికి చెందిన ప్రముఖ వేద పండితులు పుల్లేటికుర్తి సత్యనారాయణ మూర్తి బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ ముత్యా లమ్మ ఆలయ ప్రాంగణంలో అభయాంజనేయ స్వామి 15 అడుగుల విగ్రహ ఏర్పాటుకు ఆలయ కమిటీ స్థలం ఇవ్వడం తో నాగేంద్రరావు ఆలయ కమిటీకి, గ్రామస్తులకు కృతజ్ఞ తలు తెలిపారు. కాగా ఈ విగ్రహానికి అయ్యే ఖర్చును తాను ఒక్కడినే భరిస్తానని ఎవరి వద్ద నుండి విరాళాలు స్వీకరించబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి తొందరగా విగ్రహాన్ని ఆవిష్కరణకు ఏర్పాటు చేయాలని నాగేంద్రరావును కోరారు.

# శ్రీ విఘ్నేశ్వర అన్నదాన ట్రస్ట్ కు విరాళం

**అయినవిల్లి ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :**
సఖినేటిపల్లి మండలం మోరి గ్రామానికి చెందిన ఉప్పుగంటి సత్యనారాయణ, నాగమణి దంపతులు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్టు విరాళంగారూ 10,116 లు సమర్పిం చారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి శ్రీ స్వామి వారి చిత్రపటం అందజేసారు.









# నాటు సారా తయారీ కేంద్రం మీద దాడి

**ఏలేశ్వరం , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త )**
కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ వారు జిల్లాలో ఎక్కడా ఎటువంటి నాటు సారా తయారీ గానీ, అమ్మకాలు గానీ జరుగకుండా కఠిన చర్యలు తీసుకో వాలని ఇచ్చిన ఆదేశాలపై, ది. వి. 14.08.2025 వ తేదీన ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వర రావు తన సిబ్బందితో అప్పన్న పాలెం గ్రామ శివారులో నాటు సారా తయారీ కేంద్రం మీద దాడి చేసి అప్పన్న పాలెం గ్రామానికి చెందిన పట్టా రాజు, తండ్రి సూర్యారావు అనే వానిని అరెస్టు చేసి అతను తయారు చేసిన 10 లీటర్ ల నాటు సారాను, మరియు సారాయి తయారు చేయడానికి ఉపయోగించే పాత్రల ను, నేరస్తలం లో సారాయి తయారు చెయ్యడానికి సిద్ధం చేసుకున్న సుమారు 60 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేసి, ముద్దాయి ను కోర్టు హాజరు పరచగా, ఇంచార్జి మేజిస్ట్రేట్ అయిన కాకినాడ 4 వ JFC మేజిస్ట్రేట్ వారు ముద్దాయి 15 రోజులు రిమాండ్ విధించారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**సీతానగరం,ఆగష్టు 14 , ( ప్రభాతవార్త)**
సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమా లు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.డి.చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా ర్థులందరూ ముందుగా నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ భక్తుల త్యాగాలు అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం, హర్ ఘర్ తిరంగా బ్యానర్లు, జాతీయ జెండా లు చేతబూని అధ్యాపకులు, విద్యార్థులు కళా శాల నుండి ర్యాలీగా బయలుదేరారు. భారత్




మాతాకీ జై నినాదాలతో నాగరత్నం కాలనీ వరకు వెళ్ళి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ హరేరామకృష్ణ, అధ్యాపకులు డా.నాగేశ్వరరావు, డా.మాధవ్, సుబ్బారావు, షేక్ దర్గా మదీనా, వెంకటేష్, ఫణీంద్రకుమార్, శివదుర్గాప్రసాద్, డా.సుధామయి, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# విజయలక్ష్మి నియామకంపై శాలివాహన సంక్షేమ సంఘం హర్షం



**అంబాజీపేట , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :**
అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన శాలివాహనుల ఆడపడుచు, అమలాపురంనకు చెందిన పేరూరి విజయలక్ష్మిని అమలాపురం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం చైర్పర్సన్ గా నియమించించడంతో జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఆదుర్తి నారాయణమూర్తి అంబాజీపేటలో గురువారం ప్రకటన విడుదల చేశారు. విజయలక్ష్మిని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ గా నియమి తులయ్యేందుకు సహకరించినఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మెట్ల రమణబాబు,గంధం పల్లంరాజు,ఏడిద శ్రీను, శిరిగినీడి వెంకటేశ్వరరావు, కూటమి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. వర్షం వ్యక్తం చేసిన వారిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు మానేపల్లి వీరబ్రహ్మం, కార్యదర్శి దాలిపర్తి భీమేశ్వరరావు, వెల్లా త్రిమూర్తులు, దొడ్డిపట్ల శ్రీనివాస్,మంతెన శ్రీను, చిరుతపూడి హేమలత, ర్యాలీ శ్రీనివాస వడియార్, పాలకొల్లు వెంకటరమణలు ఉన్నారు.

# ప్రతి ఇంట జాతీయ జెండాని ఎగురువేద్దం..ర్యాలీ ద్వారా అవగాహన కల్పించిన బిజెపి నేతలు



**ప్రత్తిపాడు,ఆగష్టు 14,( ప్రభాతవార్త ) :**
స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ప్రతి ఇంట జాతీయ జెండా ను ఎగరవేద్దామని బిజెపి మండల అధ్యక్షుడు ఊటా వీరబాబు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న తిరంగా యాత్రలో భాగంగా గురువారం ప్రత్తిపాడులో బీజేపీ మండల అధ్యక్షుడు ఊట వీరబాబు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నంది సెంటర్ నుండిఅల్లూరి సీతారామరాజు సెంటర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సింగిలీదేవి సత్తిరాజు,మండల పూర్వ అధ్యక్షులు కంద వీర స్వామి జిల్లా ఉపాధ్యక్షురాలు ఉష రాణి మండల ఉపాధ్యక్షులు పెనుపోతులరమేష్,కించు జోగి రాజు,చింతకులరామకృష్ణ,కొండిసత్తిబాబు, ఆనంద్,ఆయప్ప తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణలో చెత్త నుండి సంపద కేంద్రం పరిశీలన



**సామర్లకోట ,ఆగష్టు 14 ( ప్రభాతవార్త ) :**
కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం,జి మేడపాడు గ్రామపంచాయతీ లోని సుప్రీమ్ ఎల్ టి సి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు జరిగిన జిల్లా స్థాయి ఘన వ్యర్థాల నిర్వ హణపై హ్యాండ్స్ ఆన్ ప్రాక్టీస్ ఒక్కరోజు శిక్షణా కార్యక్రమమునకు కాకినాడ జిల్లా లోని అన్ని మండలాలు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీ వోలు పాల్గొని శిక్షణ పొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్ సీఈవో వివి ఎస్ లక్ష్మణ్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ ,కాకినాడ, పెద్దాపురం డివిజన్ల డిఎల్డిఓలు శ్రీ వాసుదేవ రావు, శ్రీ శ్యామల, డిఎల్పిఓలు అన్నామణి, బాలమణి, సామర్ల కోట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.హిమమహేశ్వరి ,అడిష నల్ రిసోర్స్ పర్సన్ పాలకుర్తి శ్రీనివాసచార్యులు, సర్పంచ్ పటానిదేవి ,డిపిఆర్‌సి రిసోర్స్ పర్సన్స్ అచ్చి రాజు, రాజ్ కుమార్, దావీదు రాజు ఫీల్డ్ టెక్నికల్ కోఆర్డినేటర్స్ గణేష్, రామకృష్ణ, లక్ష్మణ్ పంచాయితీ కార్యదర్శి భారతి పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి గణిత చదరంతో శుభాకాంక్షలు

| | | | |
|---|---|---|---|
| 29 | 11 | 22 | 17 |
| 21 | 18 | 28 | 12 |
| 15 | 20 | 13 | 31 |
| 14 | 30 | 16 | 19 |



**గండేపల్లి , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూని వర్సిటీ లో బిటెక్ ఫైనల్ ఇయ ర్ ఎఐఎం ఎల్ చదువుచున్న పి. నిశాంత్ రెడ్డి 79వ స్వా తంత్ర దినోత్సవం సందర్భం గా ఎటుకూడిన 79వచ్చే విధ ంగా గణిత చదరం రూపొం దించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ గణిత చదరం లో ఉపయోగించిన సంఖ్య వాద కుండా అడ్డువరసల మొత్తం నిలువు వరుసల మొత్తం కర్ణాల మొత్తం ఇలా ఎటు కూడిన 79వచ్చేవిధంగా తయారు చేయడం జరిగింది. ఆదిత్య హెడ్ క్యాషియర్‌గా పనిచేస్తున్న పెనుమల్ల సత్యనారాయణ తన యుడు అయిన నిశాంత్ రెడ్డి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఎంబి. శ్రీనివాస్, విభాగాధి పతి. డా.ఎం.వెంకటేష్, ఉ పాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం పంపిణీ



**అయినవిల్లి , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :**
అయినవిల్లి మండలం, చింతనలంక లో ఇటీవల ప్రమాదవశాత్తు తమ ఇల్లు అగ్ని కీ ఆహుతై నిరాశ్రయులైన మల్లాడి సత్తెమ్మ, మల్లాడి శ్రీహరి కుటుంబాలను పరామర్శించి వారికి నిత్యాసర సరుకులు మరియు ఆర్థిక సాయంను పి.గన్నవరం నియోజకవర్గం కొ.ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అందజేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతలపూడి వెంకట రత్నం, ఉప సర్పంచ్ కర్రీ సుబ్బలక్ష్మి, అయినవిల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి శ్రీను, అయినవిల్లి విగ్నేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ గుత్తుల నాగబాబు,ఎస్. సి సెల్ అధ్యక్షులు పినిపె బుజ్జి, మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ చేట్ల రామారావు,మద్దెంశెట్టి శ్రీరామ్, తరేట్ల నాగరాజు, చోడే వెంకటేశ్వరరావు ,బొంతు శ్రీను ,కామిడి నాగేంద్ర , ఆకుమర్తి దుర్గారావు మండల వై.ఎస్.అర్ కాంగ్రెస్ వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టి నాయకులు పాల్గొన్నారు.


















# ఉప్పూడి సొసైటీ అధ్యక్షుడుగా వంగా వాసు బాధ్యతల స్వీకారం



**కాట్రేనికోన , ఆగష్టు 14 , ( ప్రభాతవార్త ) :**
మండలంలోని ఉప్పూడి పిఏసిఎస్ అధ్యక్షుడిగా వంగా మల్లికార్జున రావు (వాసు), డైరెక్టర్లు గా ముమ్మిడి వరపు నాగేశ్వరరావు,గాలి దేవర గణేష్ ని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు గురువారం సొసైటీ అధ్యక్షుడు గా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన త్రిసభ్య కమిటీ సభ్యులు రైతులకు సొసైటీకి మధ్య వారధిగా ఉండి సకాలంలో ఎరువులు, పురుగు మందు లు, వ్యవసాయ రుణాలు ప్రభుత్వం నుండి వచ్చే రైతు సంక్షేమ పథకాలు వారికి అందేలా చూడాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు,చెల్లి అశోక్, ఎ ఎం సి చైర్మన్ ఓగురి భాగ్య శ్రీ, నడింపల్లి సుబ్బరాజు,దాట్ల పవన్, టి.నాగు,టి.శ్రీను, సర్పంచ్ రంబాల రమేష్, వెంట్రు సుధీర్,బండారు ఏసు,కె.సత్య ప్రసాద్,చిన బాబు,శ్రీను,సత్య నారాయణ, సూరిబాబు ,వెంకటేశ్వరరావు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

